జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

శనివారం | 6 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 4

# ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు



**సత్తుపల్లి, సెప్టెంబర్05(ప్రజాజ్యోతి):** దివంగత మాజీ ఉపరాష్ట్రపతి,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను పట్టణంలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి,ఘన నివాళి అర్పించారు. ఒక సాధారణ ఉపాధ్యాయుడు స్థాయి నుంచి

మిగతా 2 లో...



# నాణ్యమైన పనులతో నగరంలో సమర్ధవంతమైన సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి ప్రతిపాదనలు అందించాలి
- ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకొనిపోకుండా చర్యలు తీసుకోవాలి
- ఖమ్మం నగరంలోని 57వ డివిజన్ లో పర్యటించి శిధిలావస్థలో ఉన్న బాలకార్మిక ప్రత్యేక పాఠశాల భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలోని 57వ డివిజన్ లో కలెక్టర్, అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రమణగుట్ట, వికలాంగుల కాలనీ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. త్రాగునీరు,విద్యుత్సెడ్ కాలువలు,డ్రైనేజి,రోడ్లు, ఖాళీ ప్రాంతాలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను చూసి చెత్త పేరుకొని పోకుండా ఏర్పాటుకు సంబంధిత స్థల

మిగతా 2 లో...



# నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే రాగమయి

- ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం.

**సత్తుపల్లి సెప్టెంబర్05(ప్రజా జ్యోతి):** దివంగత ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐదు మండలాల ఎంఈఓ లు, ప్రభుత్వ ఉపాధ్యాయులు,ప్రైవేటు ఉపాధ్యాయులను ఆమె ఘనంగా శాలు వాలతో,పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు పాత్ర కీలకమైనదని, సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో ఆనందకరమని, విద్యార్థుల భవిష్యత్తులను తిరిగి రాసేది ఉపాధ్యాయులేనని, తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులదే కీలక పాత్ర, భవిష్యత్తు నిర్ధారించేది ఉపాధ్యాయులేనని అన్నారు. కాంగ్రెస్ పాలన ఏర్పడిన

మిగతా 2 లో...

# పవిత్రమైనది ఉపాధ్యాయ వృత్తి

- ఉపాధ్యాయ పెన్షనర్ల అభినందన సభలో నగర మేయర్ పునుకొల్లు నీరజ



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని పెన్షనర్స్ భవనంలో జరిగిన సీనియర్ ఉపాధ్యాయ పెన్షనర్ల అభినందన సభ జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన జరిగినది . ఈ సందర్భంగా నగర మేయర్ నీరజ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గొప్పదని , ఎన్నో శిలలను శిల్పాలుగా మార్చి జీవితాలను త్యాగం చేసిన ఉపాధ్యాయులను ఎవరూ మర్చిపోరని , తన స్థానం మారకపోయినా తన శిష్యుని అభివృద్ధిని కోరుకునే గురువు పూజ్యుడని కొనియాడారు . ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ విద్యా రంగం అనేక సవాళ్లను

మిగతా 2 లో...

## నిర్లక్ష్యంగా మిషన్ భగీరథ పనులు

# ధ్వంసమైన సిసి రోడ్డు

- పరిశీలించాల్సిన అధికారులే కరువయ్యారు
- ఇష్టారాజ్యంగా మిషన్ భగీరథ పనులు



**సత్తుపల్లి, సెప్టెంబర్ 5(ప్రజాజ్యోతి):** పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో గల 4వ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ తో ఏర్పాటు చేసేందుకు వచ్చిన కూలీలు నిర్లక్ష్యంతో

మిగతా 2 లో...

# టీచర్ ఓ నడిచే గ్రంథాలయం గుండాల కృష్ణ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
స్థానిక యస్ బీ ఐ టీ కళాశాలలో ఘనంగ గురుపూజోత్సవంసమాజ నిర్మాణం లో టీచర్లదే ముఖ్య భూమిక అని యస్ బీ ఐ టీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గురుపూజోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక యస్ బీ ఐ టీ కళాశాల లో తనను మర్యాదపూర్వకం గా కలిసిన పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్య కు ఉన్న పంచె గుణం ఈ ప్రపంచాన్ని నడిపిస్తోందని, పంచే గుణమే లేకుంటే ఈ ప్రపంచం శూన్యం అని అభిప్రాయపడ్డారు. ప్రతీ టీచర్ ఒక జ్ఞాన సంపద అని, నడిచే గ్రంథాలయం అని తెలిపారు.తల్లి తండ్రి దైవం తో సమాన స్థాయిలో గురువులని నిలిపి గురుపూజోత్సవం జరుపుకోవడం మన భారత దేశ సాంప్రదాయం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. టీచర్ ఏ విద్యార్థులకు రోల్ మోడల్ అని, టీచర్ నడవడిక విద్యార్థులపై ప్రభావం చూపుతుందని అభిప్రాయపడ్డారు.కళాశాల ప్రిన్సిపాల్ డా జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ రాతి యుగం నుండి ఆధునిక యుగం వరకు మారడం లో అధ్యాపక వృతి ద్వారానే సాధ్యమైందని అభిప్రాయపడ్డారు.ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ఎన్నో ఉద్యోగాల లో మార్పులు చేయగలిగింది కానీ అధ్యాపక వృత్తిని మార్చలేదని అభిప్రాయపడ్డారు. కరోనా సమయంలో ప్రపంచం స్థంభించినప్పటికీ, ఎందరో అధ్యాపకులు ఆన్లైన్ ద్వారా తమ బాధ్యతలు నెరవేర్చి విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమించారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు కృష్ణను ఆత్మీయంగా కలిసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ గుండాల ప్రవీణ్ కుమార్,డా ఏ.వి.వి. శివ ప్రసాద్, డా రవీంద్ర బాబు, గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు అడ్డు వస్తే ప్రళయమే

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శుక్రవారం స్థానిక ఖమ్మం నగరంలోని ఖానాపురంలో జరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటే రాష్ట్రంలో ప్రళయం సృష్టిస్తామని తెలియచేశారు జనాభాలో 56% ఉన్న ప్రజలకు న్యాయం చేయటం కోసం అందరూ సహకరించాలని లేకుంటే ఏ రాజకీయ పార్టీని వదిలిపెట్టమని ఆ పార్టీలను శాశ్వతంగా బీసీలకు దూరం చేస్తామని బీసీల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.రాష్ట్రప్రధాన కార్యదర్శి కృష్ణమాచారి మాట్లాడుతూ సంఘ నిర్మాణ కోసం ప్రతి కార్యకర్త బీసీ బిడ్డ ముందుకు రావాలని ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయాలని లేకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కార్యదర్శిగా మసనం శివరామకృష్ణను జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా శివరామకృష్ణ తనని కార్యదర్శిగా ఎన్నిక చేసిన జిల్లా అధ్యక్షులు కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి, కార్యనిర్వక అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య,సీనియర్ నాయకులు బొడ్డు కృష్ణ, మోడేపల్లి వెంకటాచారి, ఎనుముల రాము యాదవ్, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు రచ్చ శ్రీనివాసరావు,బండారు శ్రీనివాసరావు, పులిపాటి సంపత్, గుడ్ల శ్రీను, దరిపల్లి సాంబయ్య, చందా వీరభద్రం,అమృతం మల్లికార్జున్, కమర్థపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

- ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ






**తల్లాడ(వైరా), సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్):** భారతదేశానికి ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా సామాన్య ఆచార్యునిగా బాధ్యతలు నిర్వహించిన సర్వేపల్లి రాధాకృష్ణ జీవితాన్ని ఉపాధ్యాయులు ఆదర్శవంతంగా తీసుకోవాలని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్బు అధ్యక్షులు వై బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని అన్ని మతాల గ్రంథాలను పరిశీలన దృష్టిలో చదివిన గొప్ప వ్యక్తి రాధాకృష్ణ అని కొనియాడారు సమాజంలో ఉపాధ్యాయుడికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. గురువులను సన్మానించినప్పుడే తల్లిదండ్రులను సరస్వతి దేవిని గౌరవించినట్లు ఉంటుందని ఆయన అన్నారు. దేశాన్ని దశ నిర్దేశించే మేధావు లను తయారు చేసే శక్తి ఉపాధ్యాయులకే ఉందన్నారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేందర్ రావ్ చారుగండ్ల కరుణాకర్ అమరం పోలూరి సనత్ కుమార్ కొదుమూరి వెంకటేశ్వర్లు గుండా ఇంద్రాణి రాయల శ్రీదేవి బండారు సరిత మిట్టపల్లి కళావతి మిట్టపల్లి సునీత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉం డ్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు మహిళ కోఆర్డినేటర్ మాదినేని సునీత క్లబ్ సెక్రటరీ చెరుకూరు శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ జూనియర్ కళాశాల నందు టీచర్స్ డే



**సత్తుపల్లి సెప్టెంబర్05(ప్రజా జ్యోతి )** పట్టణంలోని శ్రీ నారాయణ జూనియర్ కళాశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ శుక్రవారం నిర్వహించారు. ఉదయం నుంచి విద్యార్థులే అధ్యాపకులుగా పాఠాలు బోధించారు. సాయంకాలం సమావేశంలో కళాశాల చైర్మన్ రామకృష్ణమాచార్య మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుంచి ఉపరాష్ట్రపతి దాకా ఎదిగాడని ఈనాటి సమాజంలో ఒక కలెక్టర్ అవ్వాలన్న ఒక డాక్టర్ అవ్వాలన్న ఒక ఇంజనీర్ తయారవ్వాలన్న అది అధ్యాపకుడి చేతిలో మాత్రమే ఉంటుందని, నాలుగు గోడల మధ్య ప్రపంచపు మేధావులు తయారవుతారని ఆయన అన్నారు.శ్రీ నారాయణ కళాశాలలోనే ఆటల పోటీలు గాను, టీచర్స్ డే సెలబ్రేషన్స్ గాను, విహారయాత్రలు గాను, ఇలాంటివన్నీ సత్తుపల్లిలో ఒక శ్రీ నారాయణ కళాశాలకు సాధ్యమని ఆయన అన్నారు.పిల్లల్లో విద్యతో పాటు మిగతా అన్ని విషయాల పైన ఆసక్తిని కల్పించడం శ్రీ నారాయణ ప్రత్యేకతని ఆయన అన్నారు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నవ కుమార్ రాగం శ్రీనివాసరావు మాదిరాజు వాసు సుధీర్ రామయ్య ఆంజనేయులు జె వెంకటేశ్వరరావు రాణి రేణుక మొదలైన అధ్యాపకులు విద్యార్థులుపాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కూసంపూడి మహేష్



**సత్తుపల్లి సెప్టెంబర్05(ప్రజా జ్యోతి )** పట్టణ పరిధిలోని 23 వ వార్డు గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహే శ్వరరావు శుక్రవారం వినాయక పూజలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమములో వారు పాల్గొని,అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందలమంది వినాయక అన్నదానంలో పాల్గొనటం అభినందనీయమని, నిమజ్జనం కూడా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని,ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా, పర్వతనేని వేణు,అద్దంకి అనిల్ క్లబ్ వెంకటేశ్వరరావు,మిద్దె శ్రీను, బాబు,గణేష్ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గించినందుకు ప్రధాని మోడీకి పాలాభిషేకం

- బీజేపీ మండల అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో వేడుకలు



**తల్లాడ, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్):** భారత ప్రధానమంత్రి శనరేంద్ర మోడీ పేద ప్రజల అందరికీ ఉపయోగపడే విధంగా జీఎస్టీ 28% ఉన్న పన్నులు 18% శాతానికి, 18% ఉన్న పన్నులను 5% నకు తగ్గించి దేశ ప్రజలకి అందరికీ ఉపయోగపడే విధంగా చేసినందుకు తల్లాడ మండలం రింగు రోడ్డు సెంటర్లో తల్లాడ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చల్లా నాగులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గాదే కృష్ణారావు,మండల ప్రధాన కార్యదర్శులు రాయల రమేష్ పెరిక కిరణ్, ఉపాధ్యక్షులు గొల్లమందల నరేష్, వేము రజిత, మండల కార్యదర్శులు తమ్మి శెట్టి కృష్ణ పాల్గొన్నారు.

## తల్లాడ లో వైభవంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణనాథుని ఊరేగింపు



**తల్లాడ, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండల కేంద్రంలో గురువారం రాత్రి వివిధ సంఘాల గణేష్ ఉత్సవ కమిటీల నేతృత్వంలో జరిగిన వినాయక ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తల్లాడ పట్టణంలో వివిధ ప్రాంతాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఆయా కమిటీల నేతృత్వంలో రోజువారి ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలే కాకుండా వివిధ రకాల సాంస్కృతిక తదితర కార్యక్రమాలతో ఉత్సవ కమిటీలు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు భక్తులలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించడమే కాకుండా సాంస్కృతిక తదితర కార్యక్రమాలతో మానసిక ఉల్లాసాన్ని కూడా అందించాయి.ఆఖరి రోజు ప్రధాన ఘట్టమైన గణేష్ నిమజ్జన కార్యక్రమం అశేష భక్తజన సందోహంతో డిజె సాంగ్స్ తో కోలాట నృత్యాలతో జై బోలో గణేష్ మహారాజ్ కు అనే నినాదాలతో పట్టణ పురవీధులు ఆహ్లాదకర వాతావరణంతో ఆ గణనాధుని శోభాయాత్ర ఎంతో వైభవంగా అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నుండి ఆ సంఘ ప్రముఖులు నంబూరి మోహనరావు,అనుమోలు సర్వేశ్వరరావు,జవ్వాజి నగేష్,కేతేపల్లి భాస్కరరావు,లగడపాటి నెహ్రూ,కాశీ,సంతోష్, కనకయ్య,బాబు,శంకర్,నాగి,మణికంఠ,రామారావు తదితరులు పాల్గొన్నారు.శ్రీనగర్ కాలనీ నుండి పెరికె చిన్నబ్బాయి,కోడూరి రాము,షేక్ బాషా,సుధా నాయుడు,గోవిందరావు, ప్రభాకర్ రావు, నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుపై హర్షం వ్యక్తం చేసిన బిజెపి పార్టీ నాయకులు

- ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు




**బోనకల్, సెప్టెంబర్05,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సామాన్య మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని జీఎస్టీ స్లాబ్స్ ను తగ్గించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సంధర్భంగా మండల అధ్యక్షురాలు మౌనిక మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల పేద మధ్య తరగతి ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో తాళ్లూరు సురేష్,జంపాల రవి,మందపల్లి పాపారావు,ఏనుగు సుమన్ బాబు,మరీదు పరశురాం,సురేష్ దొంతిబోయిన వెంకటరావు,బెజవాడ నాగరాజు,మామిళ్ళ కోటేశ్వరరావు,బోయినపల్లి గోపాల్,బంధం నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మిట్టపల్లిలో లక్ష దాటిన గణపతి లడ్డు వేలం

- దక్కించుకున్న నలజాల శ్రీనివాసరావు దంపతులు



**తల్లాడ, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని కొత్త మిట్టపల్లిలో వినాయకుని లడ్డు వేలం పాట కార్యక్రమం శుక్రవారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనకల్లుకు చెందిన నలజాల శ్రీనివాసరావు, సుజాత దంపతుల వారి కుమారుడు ఉదయ్, సౌమ్య దంపతులు కైవసం చేసుకున్నాడు. ఒక్క లక్ష పన్నెడు వేల మూడు వందలు పదహారు రూపాయలు రూపాయలకు దక్కించుకున్నాడు.

# సంతను వేలంపాటలో దక్కించుకున్న మేకల మహేష్

- గతంలో కంటే 1,33,000 అదనపు రాబడి
- సంత అభివృద్ధికి సహకరించండి
- ఈవో శేషయ్య.





**కారేపల్లి, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రతి ఆదివారం నిర్వహించే పశువులు,నిత్యవసర వస్తువుల సంతలో క్రయ,విక్రయాలకు సంబంధించి కొనుగోలుదారులు, అమ్మకం దారుల నుండి రుసుము వసూలు చేసుకునే లైసెన్స్ హక్కులకు సంబంధించిన బహిరంగ వేలంపాటలో గత సంవత్సరం కంటే 1,33,000 అదనపు రాబడి సమకూరింది. అయితే ఆగస్టు 25వ తేదీన ముగ్గురు పాటదారులు వేలం పాటలో పాల్గొనగా ఎండోమెంట్ శాఖ నిర్దేశించిన టార్గెట్ కు అనుగుణంగా పాట రాకపోవడంతో వాయిదా వేసిన వేలం పాట మరల శుక్రవారం ఆలయ ఈఓ నల్లమోతు శేషయ్య అధ్యక్షతన నిర్వహించారు. గత సంవత్సరం వేలం పాట ద్వారా ఐదు లక్షల 30 వేల ఆదాయం లభించింది అన్నారు. ఈరోజు నిర్వహించిన వేలంపాటలో పండితాపురం కు చెందిన మేకల మహేష్ బాబు యాదవ్ ఆరు లక్షల 63 వేల రూపాయలకు పాటదారులు వేలంలో దక్కించుకున్నారు. పాటదారులు ప్రారంభం నుండి వేలం పాటను పాడాలని ఆసక్తి కనబరచడంతో అధికారులు సైతం ఊహించని దానికంటే అదనంగా 1,33,000 లభించింది. ఈ సందర్భంగా వేలంపాట దక్కించుకున్న మహేష్ బాబు యాదవును ఆలయ ఈవో శాలువా కప్పి సన్మానించారు ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ. ఈ సంతలో క్రయ,విక్రయాలకు సంబంధించి కొనుగోలుదారులు,అమ్మకం దారుల నుండి రుసుము వసూలు చేసుకునే లైసెన్స్ హక్కులకు సంబంధించిన బహిరంగ వేలంపాట ను విజయవంతం చేసినందుకు పాటదారులకు గ్రామస్తులకు పత్రికా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం దేవాదాయ శాఖ చేస్తున్న కృషికి అందరూ సహకరించాలని కోరారు.లైసెన్స్ కాల పరిమితి కేవలం ఒక సంవత్సరకాలం పాటు మాత్రమే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ఇన్స్పెక్టర్ ఈ వెంకటేశ్వర్లు,జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్, సత్యం, సంత మాజీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, సంపత్ కుమార్, పాటదారులు battu రాము, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ :తోట గోవిందమ్మ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక 48వ డివిజన్ వెంకటేశ్వర నగర్ లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ పాల్గొని మండపంలో ఉన్న వినాయకుని దర్శించుకుని కొబ్బరికాయ కొట్టి పూలమాలతో స్వామి వారి ఆశీస్సులు పొంది అన్న వితరణ కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నప్రసాదాలు అందించడం జరిగింది.తదనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పండగ అంటే వినాయక చవితి అని ఈ పండగని పురస్కరించుకొని వాడవాడలో అనేక ఉత్సవ కమిటీలు వినాయక మండపాలు ఏర్పాటు చేసుకొని భక్తులకు ఆ స్వామి వారి దైవదర్శనాన్ని కలిగిస్తూ మహిళలు భక్తి పర్వంతో చేసే కుంకుమ పూజ, పిల్లలకు సరస్వతీ పూజ ఆ స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించే దిశగా భక్తులకు అన్న దాన కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని. ఈ ప్రాంతంలో వివిధ వినాయక మండపాలలో ఏర్పాటు చేసిన పలు అన్నదాన కార్యక్రమంలో నేను పాల్గొనటం చాలా సంతోషకరంగా ఉందని స్వామివారి కృపాకటాక్షముతో మనమంతా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని తెలియజేశారు. మహేష్ మధు, బండా వెంకటేష్,లింగ స్వామి,కృష్ణ, గుత్తి నవీన్,రవీందర్, దళితులు పాల్గొన్నారు.

## ప్రవక్త మహమ్మద్ జీవిత సందేశంపై గొప్ప ధార్మిక సభ



**బోనకల్,సెప్టెంబర్ 05,(ప్రజాజ్యోతి):** ముస్లిం ఐక్య సంఘం –తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్ష,ఉపాధ్యక్షులు షేక్ ముజాహిద్,హుస్సేన్ సాహెబ్ (కాంట్రాక్టర్ ) ఆధ్వర్యంలో ఈనెల 20వ తారీఖున భక్త రామదాసు కళాక్షేత్రం నందు నిర్వహించే జిల్లా స్థాయి గొప్ప ధార్మిక సభ యొక్క పోస్టర్లను,కరపత్రాలను మండల కమిటీ అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా శుక్రవారం మండలంలో కొత్త మసీదు నందు శుక్రవారం నమాజ్ తర్వాత ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తారీఖున ఖమ్మంలో భక్త రామదాసు కళాక్షేత్రం నందు ప్రవక్త మహమ్మద్ జీవిత సందేశం మానవాళికి అనే అంశంపై గొప్ప ధార్మిక సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ధార్మిక సభకు ముఖ్య అతిథులుగా హజ్రత్ మౌలానా ముహిబుల్లా సాహెబ్ నద్వి,ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర రాంపూర్ పార్లమెంట్ సభ్యులు ,షాహి ఇమామ్ పంజాబ్ హజరత్ మౌలానా మహమ్మద్ ఉస్మాన్ సాహెబ్ రహ్మాని లుధియాన్వి వస్తున్నట్లు తెలిపారు.ఈ ధార్మిక సభను ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మౌలాలి,మజీద్ కమిటీ సభ్యులు దస్తగిరి,మత పెద్దలు హుస్సేన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతునికి నివాళులు, కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన నాయకులు

**కారేపల్లి, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన ఆటో డ్రైవర్ తురక సర్వేశ్వరరావు మృతదేహానికి మండల నాయకులు పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీర ప్రతాప్ (టోనీ) వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆదేశాలతో ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ. 5000 లను అందజేశారు. మృతునికి నివాళులర్పించిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, టిఆర్ఎస్ నాయకులు ఎస్కే గౌసిద్దీన్,పోల గాని శ్రీనివాసరావు, ఆదెర్ల రాములు, తురక నారాయణ, గంగారబోయిన యాదగిరి, ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు నాగవెల్లి ప్రభాకర్, షఫీ, నాగేశ్వరరావు, సైదులు, దంతాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

